మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం
WEDNESDAY
29.1.2025

హైదరాబాద్
HYDERABAD

పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 12+4+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 234 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బుధవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-10. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం తిథి: అమావాస్య సాయంత్రం 6-06 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ ఉదయం 8-21 వరకు, తదుపరి శ్రవణం. వర్జ్యం: పగలు 12-09 నుంచి పగలు 1-41 వరకు. రాహుకాలం: పగలు 12-29 నుంచి పగలు 1-54 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-06 నుంచి పగలు 12-51 వరకు. అమృతకాలం: రాత్రి 9-19 నుంచి రాత్రి 10-51 వరకు.

## త్రిషతకం!



అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో తొలి సెంచరీ

తెలంగాణ యువ క్రికెటర్ రికార్డు

స్కాట్లాండ్‌పై భారత్ ఘన విజయం

సెమీస్‌లో ఇంగ్లండ్‌తో అమీతుమీ

› 12

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## నీలగిరి..యుద్ధభేరి

కాంగ్రెస్ సర్కారుపై తిరగబడ్డ నల్లగొండ రైతు



# నాట్లప్పుడు రాదు.. ఓట్లప్పుడే రైతుబంధు





- స్థానిక సంస్థల్లో ఓట్ల కోసమే కొత్త డ్రామా
- ఏడాదిలో దరఖాస్తులు, దందాలతో పాలన
- మోసం చేయడమే చరిత్రాత్మక నిర్ణయమా?
- కేసీఆర్ హయాంలోనే నల్లగొండకు దశ-దిశ
- క్లాక్‌టవర్ సెంటర్‌లో చర్చకు కోమటిరెడ్డి సిద్ధమా?
- పోలీస్, అధికారులు అతిచేస్తే వడ్డీతో చెల్లిస్తం
- నల్లగొండ మహాధర్నాలో కేటీఆర్ హెచ్చరిక

నల్లగొండ రైతులు శిగమూగారు. ఏడాదిలోనే ధిక్కార జెండా ఎగరేశారు. ఓటేసి గెలిపించిన చేతితోనే కాంగ్రెస్‌కు అల్టిమేటం జారీచేశారు. పొలాలకు నీళ్లు ఇవ్వక, పథకాలు అందించక రైతు ఉసురుపోసుకుంటే ఊరుకోబోమని ఆగ్రహంతో ఊగిపోయారు. మంగళవారం బీఆర్‌ఎస్ నిర్వహించిన రైతు మహాదీక్ష నుంచి సర్కారుకు ఘాటు హెచ్చరికలు పంపారు. పచ్చని పొలాలను పడావు పెట్టే పాలన వద్దని క్లాక్‌టవర్ సెంటర్ ప్రతిధ్వనించేలా నినదించారు.

నల్లగొండ ప్రతినిధి, జనవరి 28 (నమస్తే తెలంగాణ) : కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు నాట్లు వేసేటప్పుడే రైతుబంధు డబ్బులు పడేవని, రేవంత్‌రెడ్డి వచ్చాక ఓట్లప్పుడే రైతుబంధు అంటున్నాడని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవాచేశారు. గత పార్లమెంట్ ఎన్నికలప్పుడు బీఆర్‌ఎస్ కేటాయించిన రూ.7,600 కోట్ల డబ్బులనే రైతుబంధుగా వేశాడని, ఇప్పుడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున రేవంత్‌రెడ్డి మళ్లీ డ్రామా మొదలుపెట్టాడని నిప్పులుచెరిగారు. ప్రస్తుతం ఒక్కో రైతుకు ఎకరాకు రేవంత్ సర్కారు రూ.17,500 బాకీ ఉన్నదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం › 2వ పేజీలో

## కందుకూరు గురుకులంలో 84 మంది విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

ఆలస్యంగా వెలుగులోకి ఘటన

విద్యార్థులకు ప్రిన్సిపాల్ వార్నింగ్

తల్లిదండ్రులు రాకుండా గేటుకు తాళాలు! › 5



పల్లికి మద్దతు ధర కోసం మహబూబ్‌నగర్‌లోని బోయపల్లి రైల్వేగేట్ వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

# పట్టాలపై పల్లి రైతు

బోయపల్లి రైల్వే గేట్ వద్ద బైఠాయింపు

4 గంటలపాటు ధర్నా.. నిలిచిన గూడ్స్

ధర 200 పెంపుతో శాంతించిన రైతులు

భరోసా కోసం కరీంనగర్ జిల్లాలో దీక్ష

'గిట్టుబాటు' కోరితే చెయ్యెత్తిన కాంగ్రెస్ నేత

మహబూబ్‌నగర్, జనవరి 28 (నమస్తేతెలంగాణ ప్రతినిధి) : పల్లి రైతులు మరోసారి ఆందోళన బాటపట్టారు. మద్దతు ధర దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం మహబూబ్‌నగర్‌లో ధర్నాకు దిగారు. మద్దతు ధర చెల్లించాలని రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంతోపాటు నవాబ్‌పేట, గండీడ్, మహ్మదాబాద్ మండలాల నుంచి రైతులు వందల క్వింటాళ్ల పల్లిని మార్కెట్‌కు తెచ్చారు. గరిష్ఠంగా క్వింటాకు 6,190, కనిష్ఠంగా రూ.3,300 ధర నిర్ణయించారు. వ్యాపారులు › 3వ పేజీలో

# కేసు పెట్టాల్సింది సీఎంపైనే!

## ఈ-రేస్ రద్దుతో రాష్ట్ర ఖజానాకు 55 కోట్ల నష్టం: ఆర్‌ఎస్పీ

రాష్ట్ర ప్రతిష్టను రేవంత్‌రెడ్డి దెబ్బతీశారు

అనాలోచిత నిర్ణయంతో భారీ ఆర్థిక నష్టానికి కారణమయ్యారు

ఆయన వ్యక్తిగత కక్షతో రాష్ట్రానికి హాని

పెట్టుబడులు వేరే రాష్ట్రాలకు వెళ్తున్నయ్

కొత్త ఉద్యోగావకాశాలు దెబ్బతిన్నయ్

బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫైర్

ముఖ్యమంత్రిపై క్రిమినల్ కేసు పెట్టాలని నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



ఈ-రేస్ రద్దు ద్వారా రాష్ట్ర ఖజానాకు 55 కోట్ల నష్టం చేకూర్చిన రేవంత్‌పై కేసు నమోదు చేసి విచారించాలని నార్సింగి పోలీసులకు ఫిర్యాదుచేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్, నేతలు

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనాలోచితంగా నాలుగేండ్ల ఈ కార్ రేస్ ఒప్పందాన్ని రద్దుచేయడం వల్ల తెలంగాణకు వచ్చే వేల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయని బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. ఫలితంగా రాష్ట్ర ఖజానాకు పెద్ద మొత్తంలో గండిపడిందని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు రాకుండా పోయాయని విమర్శించారు. తెలంగాణకు వచ్చే కోట్ల పెట్టుబడులకు ఆటంకం కలిగించిన రేవంత్‌రెడ్డిపై, తెలంగాణ బిడ్డగా నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో భారత న్యాయ సంహిత 316, బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు చిరుమిళ్ల రాకేశ్‌కుమార్, వాసుదేవరెడ్డితో కలిసి ఠాణాలో ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదు ఇచ్చేందుకు తెలంగాణభవన్ నుంచి బయల్దేరే ముందు, ఫిర్యాదు ఇచ్చిన అనంతరం ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. 'గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దాలి.. హైదరాబాద్‌ను ఈవీ మొబిలిటీ వ్యాలీగా మార్చాలి.. › 5వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 68 | 109 | 190 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 131 | 216 |

Conditions Apply.
Issued in the interest of consumers





## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై 31న సుప్రీం విచారణ

› 9



## పంచాయతీ ఎన్నికలు జూన్‌లో!

ప్రజల నిలదీతలతో సర్కారులో డైలమా

ప్రతికూల ఫలితాలు తప్పవేమోనని భయం

పథకాల అమలు తర్వాతే పెట్టే యోచన › 10



## పొంగులేటికి బుద్ధిచెప్తం

బాధ్యతాయుత హోదాలో ఉండి కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలా?

మీ స్వార్థ రాజకీయాలకు ప్రభుత్వ ఉద్యోగుల్ని బలిచేస్తరా? › 5

మంత్రి మాటలను వెనక్కి తీసుకోవాలి.. లేదంటే మా మద్దతుండదు

పునరావృతమైతే తీవ్ర పరిణామాలు.. ఉద్యోగుల జేఏసీ ఆగ్రహం